సంచార వైజ్ఞానిక ప్రదర్శన

కొత్తపల్లి, మార్చి 21: నగరంలోని తెలంగాణ గిరిజన గురుకుల డిగ్రీ (బాలుర) కళాశాలలో గురువారం కేంద్ర విజ్ఞాన సాంకేతిక మంత్రిత్వ శాఖ, సీసీఎంబీ ఆధ్వర్యంలో సంచార వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. లైఫ్ సైన్సెస్ విద్యార్థులు శిక్షిత ప్రదర్శకులుగా వ్యవహరించగా విద్యార్థుల్లో ఆరోగ్య విజ్ఞానానికి సంబంధించిన అవగాహన పెంపొందించడానికి సంచార వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎం రాజ్‌కుమార్, అధ్యాపకులు సంతోష్, రూప, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ మెకానిక్‌లకు అవగాహన

రాంనగర్, మార్చి 21: సీపీ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు కరీంనగర్‌లో శబ్ద కాలుష్యం నియంత్రణ కోసం వన్, టూ, త్రీ టౌన్ పరిధిలోని బైక్ మెకానిక్‌లకు ఆయా ఇన్స్‌పెక్టర్లు సైలెన్సర్ల బిగింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బైక్‌ల సైలెన్సర్లను మార్చవద్దని సూచించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లు విక్రయించే వారిపై సైతం చర్యలు తీసుకుంటామన్నారు. తమ వద్దకు వచ్చే నంబర్ ప్లేట్ లేని వాహనాలకు బిగించేలా చూడాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ద్విచక్ర వాహనాలు తీసుకొస్తే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్లు సరిలాల్, విజయ్‌కుమార్, రవి పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రతేది?

- అవస్థల్లో 'ఔట్ సోర్సింగ్'
- నెలనెలా వేతనం రాదు
- ఒత్తిడికి గురవుతున్న కరీంనగర్ దవాఖానలోని ఉద్యోగులు
- రెన్యువల్ కోసం ఎదురుచూపులు

వారు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నారు. ఇంటిల్లిపాదికి దూరంగా ఉంటూ సేవలందిస్తున్నారు. కానీ, మూడు నెలలుగా వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. ఏటా ఏప్రిల్ ఒకటిన రెన్యువల్ కోసం ఎదురుచూపులు తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు నెలనెలా వేతనాలు రాక, ఉద్యోగ భద్రతలేక ఆందోళనకు గురవుతున్నారు. సర్కారు స్పందించి జాబ్ సెక్యూరిటీ కల్పించి, క్రమం తప్పకుండా వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జిల్లా దవాఖాన

విద్యానగర్, మార్చి 21: కరీంనగర్ జిల్లా దవాఖానలో ఓ ఏజెన్సీ ఆధ్వర్యంలో 15 ఏండ్లుగా 41మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. అయితే తెలంగాణ వైద్య విధాన పరిషత్ కింద ఉన్న హాస్పిటల్‌ను రెండు నెలల కిందట డీఎంఈ (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) పరిధిలోకి తెచ్చారు. అందులో 12 మంది డీఎంఈ పరిధిలోకి వెళ్లగా 29 మంది మిగిలారు. ఎక్స్‌రే విభాగంలో ఇద్దరు, ఫార్మసీలో ఆరుగురు, ల్యాబ్ టెక్నీషియన్లు ముగ్గురు, ఒక డ్రైవర్, పేషెంట్ కేర్‌లో ఏడుగురు, ఒక ఈసీజీ టెక్నీషియన్, ఒక సీఆర్మ్ టెక్నీషియన్, ఒక టెలిఫోన్ ఆపరేటర్, సూపరింటెండెంట్ కింద నలుగురు, ఎలక్ట్రీషియన్, ఏఎన్ఎంలు ఇద్దరు పని చేస్తున్నారు. వీరికి ₹15,600 నుంచి ₹22,750 వరకు వేతనం ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం ఏటా ఏప్రిల్ ఒకటిన వీరి ఉద్యోగాలను రెన్యువల్ చేస్తారు. అయితే వైద్యశాలను డీఎంఈకి మార్చడంతో కొన్నిపోస్టులు రద్దయ్యాయి. దీంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ జాబ్ రెన్యువల్ అవుతుందో కాదోనని ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే మూడు నెలలుగా వేతనాలు రావడంలేదని, ఇప్పుడు ఉన్న జాబ్ కూడా పోతుందేమోనని మదనపడుతున్నారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన మమ్మల్ని డీఎంఈ కిందికి మార్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు.

₹3 వేల వేతనం నుంచి పని చేస్తున్న..

దవాఖానలో పదేళ్ల నుంచి పని చేస్తున్న. మొదటిసారి జాబ్‌లో చేరినప్పుడు ₹3వేల వేతనం ఉండేది. రెగ్యులర్ ఉద్యోగులతో కష్టపడుతున్న. నెల నెలా వేతనాలు రాక కుటుంబ పోషణ భారంగా మారింది. ఏటా ఫిబ్రవరి, మార్చి రాగానే టెన్షన్ మొదలవుతుంది. రెన్యువల్ అవుతుందో, లేదో అనే ఆందోళనతో అనారోగ్యం బారిన పడుతున్నం. ఉద్యోగ భద్రత లేక ఇబ్బందిపడుతున్నది. మా సేవలను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి.

- నాగుల శేషగిరిధర్, ఫార్మాసిస్ట్

పదిహేనేళ్ల నుంచి పనిచేస్తున్న

దవాఖానలో డ్రైవర్‌గా పదిహేనేళ్లుగా పని చేస్తున్న. ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కావడంతో వేతనాలు నెల నెలా వేతనాలు రావడంలేదు. పనిభారం ఎక్కువగా ఉన్న ప్రభుత్వం మమ్మల్ని గుర్తించడం లేదు. రోజుకు రెఫరల్ కేసులతో పాటు కాల్ డ్యూటీలు ఎక్కువగా ఉండడంతో పనిభారం అధికంగా ఉంటుంది. వైద్యశాలలో డ్రైవర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న మమ్మల్ని తీసుకోవడం లేదు. ప్రభుత్వం చేపట్టే నియామకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి.

- జహీర్, డ్రైవర్

ప్రతి సంవత్సరం టెన్షనే..

దవాఖానలో పదేండ్లుగా ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న. ప్రభుత్వం రెన్యువల్ పేరిట 2, 3 నెలలు కాలయాపన చేస్తున్నది. డే, నైట్ షిఫ్టుల్లో పనిచేస్తున్నా అధికారులు గుర్తించడం లేదు. కొవిడ్ సమయంలో కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించినం. ఇంతపెద్ద జనరల్ హాస్పిటల్‌లో పదేళ్ల నుంచి పని చేస్తున్న. మమ్మల్ని రెగ్యులర్ చేస్తారనే ఆశతో ఉన్నం. కానీ, డీఎంఈ కిందికి మార్చడంతో ఉద్యోగ భద్రత కరువైంది. సర్కారు స్పందించి మమ్మల్ని ఆదుకోవాలి.

- ఓంకారపు శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్

వెలగని లైట్లు.. తప్పిన కళ..

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సమీపంలో డివైడర్ల మధ్య వెలగని లైట్లు

తిమ్మాపూర్, మార్చి 21: జిల్లా కేంద్రానికి ప్రవేశం అద్భుతంగా ఉండాలనే ఉద్దేశంతో అప్పటి మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కరీంనగర్ నుంచి మహాత్మానగర్ వరకు కార్పొరేషన్ నిధులతో రాజీవ్ రహదారిపై డివైడర్ల మధ్యలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయించారు. వాహనదారులకు వెలుగులు జిగేల్ మనిపించాయి. కానీ, కొద్ది రోజులుగా కాకతీయ కాలువ సమీపం నుంచి మహాత్మానగర్ వరకు ఉన్న లైట్లు వెలగక బోసిపోతున్నాయి. కాగా, మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని 8వ డివిజన్ కార్పొరేటర్ సల్ల శారదారవీందర్ తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి హైమాస్ట్ లైట్లు వెలిగేలా చూడాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

మాజీ ఎంపీపీకి వినోద్ కుమార్ పరామర్శ

మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

రామడుగు(చొప్పదండి), మార్చి 21: మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మార్కొండ కృష్ణారెడ్డి తల్లి వీరమ్మ ఇటీవల మృతి చెందారు. కాగా, గురువారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ వెళ్లి ఎంపీపీని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, పీఏసీఎస్ చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు, మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్ గౌడ్, చీటి రాజేందర్ రావు, జక్కుల నాగరాజు యాదవ్, సాయికృష్ణ తదితరులున్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

కలెక్టరేట్/శంకరపట్నం/చిగురుమామిడి/ గంగాధర, మార్చి 21: తల్లులు, పిల్లలు పోషకాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ పేర్కొన్నారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలోని అర్బన్ ప్రాజెక్టు పరిధిలో గల పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అలాగే, శంకరపట్నం మండలం కేశవపట్నం, చింతలపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పురుషులకు వంటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో సబిత, సూపర్‌వైజర్లు స్రవంతి, కవిత, ఆయుష్ వైద్యాధికారులు స్రవంతి, సంధ్య, అంగన్‌వాడీ టీచర్లు సరిత, ఆశ, మమత, సుమలత, సోని, కమల, ఏఎన్ఎం శ్రీవాణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలం రేకొండ, బొమ్మనపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఏసీడీపీవో అనురాధ, సూపర్‌వైజర్లు ఇందిర, రాజశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు చాడ తిరుమల, నీల రేణుక, లలిత, అన్నమ్మ, లతాదేవి, అంజలి, సునంద, పద్మ, ఏఎన్ఎం శైలజ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. గంగాధర మండలం సర్వారెడ్డిపల్లి, కాసారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీవో సౌందర్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, రేణుక పాల్గొని మాట్లాడారు. పోషకాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రుణ, సుజాత పాల్గొన్నారు.

SUBSTITUTE SERVICE OF NOTICE
IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT : HUZURABAD
O.S.NO. 74 OF 2019
Between:-
Sirikonda Venkateshwarlu ...Plaintiff
AND
G. Chungalal Naik ...Defendant
To,
G. Chungalal Naik, S/o. Deep sing, Age 57 yrs, Occ: Additional Asst. Engineer in operation/TS NPDCL, R/o. H.No. 8-4-593, Thirumalnagar, Karimnagar proper village and Karimnagar District.
Whereas the petitioner Sirikonda Venkateshwarlu has filed a petition for recovery of money against you before the Hon'ble Court and the same is posted to 19-04-2024 for your appearance and counter if any. Therefore, you are here by directed to appear before the Hon'ble Court on 19-04-2024 at 10.30 Am in person or through advocate without fail, if you failed to appear before the Hon'ble Court the matter will be decided in you absence as per law.
(BY ORDER OF THE COURT)
Sd/- **KETHIRI SRINIVAS REDDY,** Advocate
H.No. 12-281/6/1, Kakatiya Colony, Huzurabad, Dist: Karimnagar. Cell: 94403 56345.

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
I, CHEKKABANDI APARNA, R/o. 2-75, Renikunta, Thimmapur, Karimnagar, TS. Changed My Name as CHEKKABANDI SUMALATHA, W/o. Devender Reddy.
NT-328433

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కోలన్ క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

హుజూరాబాద్ టౌన్, మార్చి 21: కోలోరెక్టల్ క్యాన్సర్ అవగాహన నెల కార్యక్రమంలో భాగంగా కోలన్ క్యాన్సర్ (పెద్ద పేగు క్యాన్సర్)కు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం స్థానిక కూరపాటి హాస్పిటల్ యాజమాన్యం డా.కూరపాటి రాధికారమేశ్ గురువారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. చైతన్య రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ, ప్రస్తుత జీవన విధానంలో పెద్దపేగు క్యాన్సర్ కూడా ఒక మహమ్మారిల వ్యాప్తి చెందిందన్నారు. మలంలో రక్తం పడడం వంటి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి డాక్టర్ సలహాలు పొందడం వల్ల కోలన్ క్యాన్సర్ నుంచి విముక్తి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాధికా, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మార్చి 21: చెట్ల కొమ్మల తొలగింపు, 11కేవీ కంట్రోల్ ఏబీ స్విచ్ పనులు చేపడుతున్నందున తిరుమలనగర్, కట్టరాంపూర్, కోతిరాంపూర్, భవానీనగర్, శ్రీనివాస్ నగర్, దుర్గాదేవి నగర్, మహాలక్ష్మి ఏరియాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏడీఈ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులు

హుజూరాబాద్ టౌన్, మార్చి 21: రాష్ట్రంలో కరువు పరిస్థితులకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, నీళ్లు లేక పంటలు ఎండిపోయిన రైతులను సర్కారు ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం దమ్మక్కపేట గ్రామంలో నీళ్లు లేక ఎండిన పంట పొలాలను స్థానిక రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సరైన నీళ్లు అందక రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని, ఇది ప్రభుత్వానికి కనబడడం లేదా ? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మెరుగు కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

భళా..బాల మేధావి!

- ఏడు నెలల వయస్సులోనే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

ప్రశంసాపత్రాలతో బాలుడు ఆర్యన్‌రెడ్డి

విద్యానగర్, మార్చి 21: బుడి బుడి అడుగులు కూడా నేర్వని ఆ బుడ్డోడు అద్భుత మేధస్సుతో అబ్బుర పరుస్తున్నాడు. ఏడు నెలల వయస్సులోనే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. కరీంనగర్‌లోని రాంనగర్‌కు చెందిన అయిరెడ్డి అన్విత- క్రాంతి కుమార్‌రెడ్డి దంపతుల కొడుకు ఆర్యన్‌రెడ్డిలో చురుకుదనాన్ని గుర్తించి ఐదు నెలల వయస్సు నుంచే ఫ్లాష్ కార్డులు చూపించి వివిధ పరికరాలు, పండ్లు, జంతువులు, పక్షుల ఆకారాలను గుర్తించడం నేర్పించారు. ఏడు నెలలు రాగానే పేర్లు చెప్పగానే వస్తువులను గుర్తించడంలో వేద్‌ఆర్యన్ రెడ్డి అత్యంత ప్రతిభ చూపడాన్ని గమనించిన తల్లిదండ్రులు, వీడియో తీసి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యాలయానికి పంపించారు. వీడియోను పరిశీలించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు అయిరెడ్డివేద్ ఆర్యన్‌రెడ్డి ప్రతిభను గుర్తించి రెండు రోజుల క్రితమే గోల్డ్ మెడల్, పశంసా పత్రాన్ని అందజేశారు.

హెచ్ఎంటీవీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ మేయర్ రవీందర్ సింగ్

వన్ టౌన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న రవీందర్ సింగ్

రాంనగర్, మార్చి 21: వ్యక్తిగత కక్షతో తనపై అసత్య కథనాలు ప్రచారం చేస్తున్న హెచ్ఎంటీవీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ గురువారం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హెచ్ఎంటీవీ యాజమాన్యంపై అవసరమైతే న్యాయపరంగా పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరిప్రసాద్, తిరుపతి, పొన్నం అనిల్ గౌడ్, శేఖర్ తదితరులున్నారు.

కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలి

కార్పొరేషన్, మార్చి 21: కరీంనగర్ నగరపాలక సంస్థలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్ పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని మున్సిపల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వీటిని వెంటనే చెల్లించకపోతే వచ్చే నెల 10 నుంచి కార్మికులు సమ్మెకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికులకు చీపుర్లు, ఇతర సామగ్రిని అందించడం లేదన్నారు. ట్రాక్టర్లు, ఆటోలకు మరమ్మతులు చేయించడం లేదన్నారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దావు రాజమల్లయ్య, గడ్డం సంపత్, పొన్నం లింగయ్య, ఎల్లయ్య, కోనేటి సమ్మయ్య, లచ్చయ్య, వెంకట్రాజం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

తిమ్మాపూర్, మార్చి 21: మండలంలోని రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై పోలీసులు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఏసీపీ వెంకటరమణ హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సోషల్ మీడియాపై అవగాహన కల్పించారు. అనంతరం ఏసీపీని కళాశాల యాజమాన్యం సత్కరించారు. కార్యక్రమంలో షీటీమ్ సీఐ శ్రీలత, తిమ్మాపూర్ సీఐ స్వామి, ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు, కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు ప్రకాశ్ రెడ్డి, వినోద్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. కల్యాణోత్సవం

సైదాపూర్, మార్చి 21: ఎక్లాస్‌పూర్ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి కల్యాణ వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం జరిపించగా, తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. అనంతరం స్వామివారిని పల్లకీలో ఊరేగించారు. ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గుండేటి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు వేముగంటి మురళీమనోహర్‌రావు, వేముగంటి జగదీశ్‌చందర్‌రావు, అర్చకులు చక్రపాణి వెంకటాచార్యులు, నరహరిచార్యులు, శ్రీనివాసాచార్యులు, రవీంద్రాచార్యులు, నాయకులు కొత్త నారాయణరెడ్డి, కొత్త నాగిరెడ్డి పాల్గొన్నారు.

చిన్నకోమటిపల్లిలో..

ఇల్లందకుంట, మార్చి 21: చిన్నకోమటిపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గురువారం స్వామివారి కల్యాణమహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా లక్ష్మీనృసింహస్వామివార్ల ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించారు. ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. మంత్రోచ్చారణల మధ్య కల్యాణం జరిపించగా, తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ చైర్మన్ చంద్రమౌళి, మాజీ సర్పంచులు సరోజనానాగయ్య, కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ రవి, అర్చకుడు ప్రదీప్‌శర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి రథోత్సవం

మానకొండూర్ రూరల్, మార్చి 21: మండలంలోని వెల్ది గ్రామంలో గురువారం చెన్న కేశవ స్వామి రథోత్సవం, జాతర నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ చల్లూరి విశ్వనాథ చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

'ఖేలో ఇండియా' ఎంపికకు తరలిన క్రీడాకారులు

హుజూరాబాద్‌టౌన్, మార్చి21: ఖేలో ఇండియా క్రీడల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక పోటీలు గురువారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించగా, హుజూరాబాద్ పట్టణానికి చెందిన పలువురు హాకీ క్రీడాకారులు తరలి వెళ్లారు. హుజూరాబాద్ హాకీ క్లబ్ నుంచి 25మంది క్రీడాకారులు కోచ్‌లతో కలిసి ఎంపిక పోటీలకు హాజరయ్యారు.

బేతిగల్‌లో కేంద్ర బలగాల కవాతు

వీణవంక, మార్చి 21: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బేతిగల్ గ్రామంలో గురువారం సీఐఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ సీఐ కిశోర్ మాట్లాడుతూ, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లందరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోడ్‌ను ఎవరైనా ఉల్లంఘించినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ తోట తిరుపతి, 100 మంది కేంద్ర బలగాలతోపాటు స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఆలయ చైర్మన్ వీర్ల ప్రభాకర్‌రావు, పండితులు, భక్తులు

రామడుగు(చొప్పదండి), మార్చి 21: రామడుగు మండలం వెలిచాలలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వీర్ల ప్రభాకర్‌రావు మాట్లాడుతూ, ఈ నెల 24 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పూజల్లో మాజీ సర్పంచ్ వీర్ల సరోజన, భక్తులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తెలంగాణచౌక్, మార్చి 21: ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిరిపాటి వేణు, ప్రధాన కార్యదర్శిగా కనుపర్తి రాజేశ్, ఉపాధ్యక్షులుగా మొలుగు మారుతి, గోసంగి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా రవీందర్, రాష్ట్ర కార్యదర్శిగా రాజారామ్ ఎన్నికయ్యారు. సమావేశంలో సంఘం నాయకులు లక్ష్మీనర్సయ్య, పరమేశ్వర్, శంకర్, లింగయ్య, రాజమౌళి పాల్గొన్నారు.

చొప్పదండి పోలీస్ స్టేషన్ తనిఖీ

పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ అభిషేక్ మొహంతి

చొప్పదండి, మార్చి 21: చొప్పదండి పోలీస్ స్టేషన్‌ను గురువారం సీపీ అభిషేక్ మొహంతి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారులకు తెలుపాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లతో పాటు గతంలో ఎన్నికల సమయంలో జరిగిన గొడవల ఆధారంగా బాధ్యులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ వారెంట్లు అమలు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ ప్రకాశ్ గౌడ్, ఎస్ఐ ఉపేంద్రాచారి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వర్క్‌షాప్

కమాన్‌చౌరస్తా, మార్చి 21: శాతవాహన విశ్వవిద్యాలయంలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో 'శాతవాహన ఆరోహణ 2024' పేరిట ఎంబీఏ, బీబీఏ విద్యార్థులకు గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వీసీ ప్రొఫెసర్ మల్లేశ్ సంకశాల, విశిష్ట అతిథిగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ రాజశేఖర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి ఎంతగా ఉపయోగపడుతాయని వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో కన్వీనర్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికాంత్, పరీక్షల నియంత్రణాధికారి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఎన్వీ శ్రీరంగ ప్రసాద్, డాక్టర్ ఈ మనోహర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిరంతర అధ్యయనంతో ఉద్యోగావకాశాలు

కమాన్‌చౌరస్తా, మార్చి 21: డిగ్రీ తర్వాత యువతకు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ప్రతిభ, విషయ అవగాహనతోనే ఉద్యోగం సాధించవచ్చని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య రాజశేఖర్ పేర్కొన్నారు. స్థానిక ఎస్సారార్ కళాశాలలో ఐక్యూఏసీ ఆధ్వర్యంలో కెరీర్ ప్లానింగ్‌పై నిర్వహించిన వర్క్‌షాప్‌కు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ, ఐక్యూఏసీ సమన్వయకర్త డా. రాజేంద్రన్, వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, డాక్టర్ కే సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, శ్రీనివాస్, అర్చన, వరప్రసాద్, శారద, గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాడిశెట్టి గోపాల్‌కు కీర్తి పురస్కారం

కమాన్‌చౌరస్తా, మార్చి 21: జిల్లాకు చెందిన రచయిత, వ్యాఖ్యాత మాడిశెట్టి గోపాల్‌కు సాంస్కృతిక సంస్థల నిర్వహణ విభాగంలో తెలుగు విశ్వవిద్యాలయం వారు గురువారం హైదరాబాద్‌లో కీర్తి పురస్కారం ప్రదానం చేశారు. మాడిశెట్టి గోపాల్‌కు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు కవులు, సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

కలెక్టరేట్, మార్చి 21: స్థానిక మంకమ్మతోటలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుతాడి రాణాప్రతాప్, నాయకులు గడ్డం శ్రీకాంత్, కుమార్, అనిల్, భారత్, అన్వేష్, అరవింద్, కార్తీక్ పాల్గొన్నారు.

ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లపై వేటు

- ఏడుగురు టీచర్లకు నోటీసులు

కమాన్‌చౌరస్తా, మార్చి 21: జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లను విధుల నుంచి తొలగించంతోపాటు మరో ఏడుగురు ఉపాధ్యాయులకు డీఈవో షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సీఆర్పీని అనుమతి లేకుండా పరీక్షా కేంద్రంలోని పంపిన చీఫ్ సూపరింటెండెంట్, అలాగే ఫొటో ఐడెంటిటీ కార్డులు లేకుండా సెంటర్‌కు వచ్చిన మరో చీఫ్ సూపరింటెండెంట్‌తోపాటు ఏడుగురు టీచర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

సైదాపూర్, మార్చి 21: వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో యాదగిరి ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఈజీఎస్ పనులు, తాగునీటి సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్యపై ఆరా తీశారు. నివారణ చర్యలు చేపట్టాలన్నారు.

హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం

సైదాపూర్, మార్చి 21: మండలకేంద్రంలోని సైదాపూర్ హనుమాన్ ఆలయం వద్ద గురువారం బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు చంద శ్రీనివాస్ కుమార్తె సాహితీ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ జంపాల సంతోష్, మాజీ సర్పంచ్ తాటిపల్లి యుగేందర్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేక్‌కట్ చేయించి.. అభిమానం చాటి

కొత్తపల్లి, మార్చి 21: నగరంలోని టీఎన్జీవోస్ భవనంలో సంఘం జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి-సుజాత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని ఉద్యోగులు, సంఘం నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో కేక్ కట్ చేయించి.. అభిమానాన్ని చాటారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్‌రెడ్డి, హరికృష్ణ, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మీందర్ సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, మహిళా ఉద్యోగుల జేఏసీ నాయకులు శారద, సబితారెడ్డి, సునీత, సరిత, విజయలక్ష్మి, హరిప్రియ, శైలజ, సుస్మిత, ఉద్యోగులు, పెన్షనర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి-సుజాత దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, ఉద్యోగులు